మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



పెన్షన్ పత్రాలను పంపిణిచేస్తున్న మాణిక్‌రావు

**జహీరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** ప్రజలు సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పాలన చేస్తోందని జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తూర్(బి), బూర్దిపాడ్ గ్రామాల్లో లబ్దిదారులకు పెన్షన్ పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధిపై వివరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెంటారెడ్డి, సుమతి, ఎంజి రాములు, సాజుద్దీన్, జగన్‌మోహన్, మాణిక్యమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

### ఎలిజబెత్‌రాణి మృతికి సంతాపం

## జాతీయ జండా అవనతనం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** క్వీన్ ఎలిజబెత-2 రాణి మృతికి సంతాప సూచికగా జాతీయ జండాను అవనతం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆదివారం సంతాప దినంగా ప్రకటించడంతో జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయజండాను అవనతనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసులు మాట్లాడుతూఎలిజబెత్ అలెగ్జాం డ్రామేరీ 1926 ఏప్రియల్21న లండన్‌లో జన్మించినట్లు , 35 దేశాలపై ఆదిపత్యం చూపిన క్వీన్, బ్రిటనను 70 సంవత్సరాలకు పైగాపాలించి అంతర్జాతీయంగా పేరు సంపాదించారన్నారు. యావత్ ప్రపంచానికి సుపరిచితురాలైన క్వీన్ ఎలిజబెత్-2 భారత దేశంలో వెలికి తీయబడిన కోహినూర్ డైమండ్ వజ్రాన్ని ప్రపంచంలోనే అత్యంత విలవువైనదని,వజ్రాన్ని ఎలిజబెత్ రాణి సొతం చేసుకున్నారన్నారు. అనారోగ్య కారణీలతో రాణి ఈ నెల8వ తేదీన అనంతలోకాలకు చేరిపోయినట్లు గుర్తు చేశారు.



గంగమ్మకు హారతి ఇస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



మత్తడి దూకుతున్న చింతలచెరువు



సిద్దిపేట నాసర్‌పూరలో కూలిన ఇల్లు



ఆలయం ముందు వరదను పరిశీలిస్తున్న ఎస్పీ రోహిణి దృశ్యం

# పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

## గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మెదక్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సింగూరు ప్రాజెక్టు నుంచి విడుదల చేస్తున్న నీటితో దిగువ ప్రాంతాల్లోని నదులు, చెరువులు, వంతెనలు, వాగులు నిండు కుండలా ఉరకలు వేస్తున్నాయి. ఉప్పొంగుతున్న వదలతో ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూడాలని ఏడుపాయల వనదుర్గా భవాని మాతను వేడుకున్నట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే దుర్గమ్మ ఆలయానికి చేరుకోగా ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలకగా ఆలయం ముందు నుంచి ప్రవహిస్తున్న మంజీరానదికి ఎమ్మెల్యే పూజలు నిర్వహించి హారతి అందించారు. గంగామాతకు సారే, చీర సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాజగోపురంలోని ఉత్సవ విగ్రహానికి అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించి సత్కరించారు.

## పొంగుతున్న మోయతుమ్మెద వాగు



మోయ తుమ్మెద వాగును పరిశీలిస్తున్న సీఐ కిరణ్

**కొహెడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** మండలంలో మూలు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు బస్వాపూర్ మోయ తుమ్మెద వాగు పొంగి పొర్లుతుంది. సిద్దిపేట-హనుమకొండ ప్రధాన రహదారి బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో ఆదివారం హుస్నాబాద్ సీఐ ఎర్రోళ్ల కిరణ్, కొహెడ ఎస్ఐ నరేందర్‌రెడ్డి తుమ్మెద వాగును సందర్శించారు. బ్రిడ్జిపై వాగు పొంగుతుండడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటిలోంచికాకుండా ఇతర ప్రాంతాల నుంచి గమ్యాన్ని చేరుకోవాలన్నారు. మోయ తుమ్మెద వాగు పారుతుండడంతో బసా ్వపూర్ బ్రిడ్జి వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా ఇద్దరు కానిస్టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు సీఐ కిరణ్ వివరించారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువు, కుంటలు, చెక్ డ్యాంల వద్దకు పిల్లలు వెళ్లకుండా చూడాలన్నారు.

## వర్షాలకు మత్తళ్లు దూకుతున్న చెరువులు, కుంటలు



కొమురవెల్లిలో కూలిపోయిన ఇల్లు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** మూడురోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల పరిధిలోని అయా గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండిపొంగిపొర్లడంతో మత్తళ్లు దూకుతున్నాయి.మూడు రోజులుగా వర్షం కురుస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీగా వర్షాలు కురుస్తున్న వినాయక నిమజ్జనాలు మాత్రం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వర్షం మూలంగా కొమురవెల్లి మండల కేంద్రంలో పెంకుటిళ్లు కూలిపోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షంతో మండల పరిధిలోని అయా గ్రామాల్లోని కూరగాయల తోటలకు, పంటలకు నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది.

## అలుగు పారుతున్న తుజాల్‌పూర్ దామరచెరువు

**నర్సాపూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామంలోని దామరచెరువు పొంగిపొర్లి అలుగు పారుతుంది. దీంతో గ్రామస్తులు తమసంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆరు సంవత్సరాలుగా నిండని ఈ దామర చెరువు ప్రస్తుతం రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దామరచెరువు నిండి పొంగిపొర్లుతూ జలకళను సంతరించుకుంది. దీంతో గ్రామస్తులు దామరచెరువు అలుగు పారుతుండడాన్ని ఆనందంగా తిలకిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల తరువాత మా యొక్క గ్రామ చెరువు నీళ్లతోనిండి పొంగిపొర్లుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. దీంతో చెరువు కింద నున్న ఆయకట్టు పొలాలు రెండు పంటలు సంవృద్ధిగా పండుతాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. దామరచెరువు నిండి అలుగుపారుతున్నందుకు గ్రామసర్పంచ్ గాలి శ్రీరాములు తోపాటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



తుజాల్‌పూర్‌లో దామరచెరువు నిండి అలుగు పారుతున్న దృశ్యం

## స్తంభించిన జన జీవనం
### కూలుతున్న ఇళ్లు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం మూలంగా జిల్లాలో గత మూడు రోజుల నుంచి వర్షాలు మళ్లి దంచికొడుతున్నాయి. భారీ వర్షాల మూలంగా చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు మళ్లి పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు పొంగిపొర్లుతుండడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. భారీ వర్షాలతో జిల్లాలోని పలు గ్రామాల్లో పెంకుటిండ్లు కూలిపోవడంతో బాధితులు తీవ్ర అవేదనకు గురువుతున్నారు. జిల్లాలోని కొహెడ, చేర్యాల, హుస్నాబాద్, సిద్దిపేట, నంగునూర్ తదితర మండలాల్లో చెరువులు, కుంటల మత్తళ్లు దూకుతుండడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. వర్షాల వలన జన జీవనం పూర్తిగా స్తభించిపోవడంతో రోడ్లన్ని నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇటు రెవెన్యూ అటు పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండొద్దని హెచ్చరిస్తున్నారు. వర్షంతో జిల్లాలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే వెంటనే సమాచారం అందించాలని పోలీసు, రెవెన్యూ అధికారులు కోరుతున్నారు. మొత్తం మీద జిల్లాలో గత మూడు రోజులుగా మళ్లి వర్షం దంచికొడుతుండంతో ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు.



ఘటన స్థలాన్ని సందర్శిస్తున్న మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

## మంజీర ప్రవాహం మధ్యలో చిక్కుకున్న ఎనిమిది మంది గొర్లకాపరులు
### అప్రమత్తమైన అధికారులు

**కొల్చారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామసమీపంలోని మంజీర ప్రవాహం మధ్యలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎనిమిది గొర్లకాపరులతో పాటు రెండువేల గొర్లు మధ్యలో చిక్కుకుపోయినట్లు కోల్చారం పోలీసులు తెలిపారు. చిక్కుకున్న గొర్లకాపరులతో పోలీసులు ఫోన్లో మాట్లాడినట్లు సమీపంలోని గెస్ట్‌హౌజ్ ఉన్నది కానుక వారికి ఉండడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు, వారివద్ద కూడా 15 రోజులకు సరిపడే వంటసామాగ్రి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలాన్ని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదివారం నాడు సందర్శించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉన్నట్లు నీటి ప్రవాహం తగ్గగానే బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు వారు అన్నారు.

### జాతీయ క్రీడ కబడీ పోటీలకు విష్ణువర్ధన్ ఎంపిక

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్ల శివకుమార్ కుమారుడు వడ్ల విష్ణువర్ధన్ విద్యారణ్య ఆవాస విద్యాలయం తడికెపల్లి పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విష్ణువర్ధన్ ఈ నెల 12, 13వ తేదీలలో కర్ణాటక రాష్ట్రంలో జరిగే జాతీయ కబడ్డి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలనుండి ఎంపికైన వివిధ జిల్లాల విద్యార్థులకు విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వెంకటేశం వారికి క్రీడా దుస్తులు అందజేశారు.

### హత్నూరలో ముగిసిన స్వచ్ఛ గురుకుల్ వారోత్సవాలు

**సంగారెడ్డి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** స్వచ్ఛ గురుకుల్ వారోత్సవాలు ఆదివారం ముగిసాయి. వారం రోజులపాటు చేపట్టిన వారోత్సవాలు హత్నూరలో గురుకుల పాఠశాల, కళాశాలలో ముగింపు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారం రోజులు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పాఠశాల, కళాశాలలో ఆదివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఎంపీపీ నర్సింలు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. వీరితో పాటు అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపల్ వివేకానంద, పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్, భోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మంత్రి హరీష్‌రావును కలిసిన బంజారా నాయకులు

## మంత్రిని కలిసిన బంజార నాయకులు

**జహీరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి నిధులు, మొగుడంపల్లిల కల్లుభకుక్య మందిర నిర్మాణానికి స్థలం, నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీస్‌రావును బంజారా నాయకులు కలుసుకుని వినతి చేశారు. ఆదివారం ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో బంజారా ఎంప్లాయస్ సంఘం రాష్ట్ర నాయకులు, బంజారా నాయకులు డిసిసిబి డైరెక్టర్ కిషన్ పవార్, టీబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరామ్ రాథోడ్, అర్జున్ చౌహాన్, నాయకులు మోతిరాం, కేసు సింగ్ రాథోడ్, రూప్‌సింగ్, గోపాల్, శెట్టి, శంకర్ రాథోడ్, నారాయణలు హైద్రాబాద్‌లోని మంత్రికి నివాసానికి చేసుకుని శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి మంత్రికి వినతి పత్రం అందచేశారు.

### కొత్తపల్లిలో లడ్డూను రూ. 1,01,116 టిఆర్ఎస్ నేత కైవసం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డూ వేలంపాటలో రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు అనుచరుడు, యువజన విభాగం రాష్ట్ర నాయకులు వై సంతోష్‌రెడ్డి వినాయకుడి మహాప్రసాదం లడ్డును 101116 రూపాయలకు కైవసం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రభాకర్, ఎల్ఎన్ఆర్ యువసేన అధ్యక్షులు ఎల్ నరేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, రుమణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వాసవీక్లబ్ ఇంటర్నేషల్ ఆధ్వర్యంలో జోన్ సోషల్ కాన్ఫరెన్స్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణమంటపంలో ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లా వాసవిక్లబ్ ఇంటర్నేషల్ ఆధ్వర్యంలో జోన్ సోషల్ కాన్ఫరెన్స్‌ను జిల్లా వి 1054, జోన్ చైర్మన్ చంద శ్రీదేవి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా బండారు వెంకటేశ్వర్లు, అంతర్జాతీయ ఉపాధ్యక్షులు ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం 20 కోట్ల రూపాయల సేవాకార్యక్రమాలు అంతర్జాతీయస్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి గౌరవ అతిథులు చంద శ్రీధర్, పుల్లూరి ప్రకాశ్, విద్యాసాగర్, నరేందర్, శ్రీనివాస్, ప్రదీప్, భాస్కర్, ప్రసన్న, సరితా, అన్నపూర్ణ, వెంకటేశం, నవీన్, సుమంత్, విజయ్, రాజు, వంద మంది సభ్యులు పాల్గొన్నారు.

## వరదను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**పాపన్నపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం ముందు నుంచి పరుగులు పెడుతున్న మంజీరా ప్రవాహాన్ని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తిలకించారు. ఆలయానికి వచ్చిన ఎస్పీని ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి ఎస్పీ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం ముందు నుంచి పరుగులుపెడుతన్న మంజీరాను పరిశీలించి భక్తులకు, అధికారులు ఎస్పీ పలు సూచనలు చేశారు. భక్తులు సెల్ఫీ ఫోటోలంటూ ప్రవాహం వైపు వెళ్లకుండా బాధ్యులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ వెంట ఆలయ పాలక మండలి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఇఒ శ్రీనివాస్, సర్పంచ్‌లు గురుమూర్తిగౌడ్, లింగారెడ్డి,పాలక మండలి సభ్యులు, ఎస్ఐ విజయ్‌నారాయణ్ కుమార్‌లు ఉన్నారు.

### సింగూరు జలాలను చివరి ఆయకట్టుకు అందిస్తాం
#### -అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

**చౌటకూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** బీడు భూములను సస్యశామలం చేసేందుకు మంజీరా నీటిని చివరి ఆయకట్ట వరకు పారిస్తామని అందోల్ ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్ అన్నారు. ఆదివారం మండలం లోని ఉప్పరిగూడెం గ్రామాన్ని సందర్శించి గ్రామ శివారులో ప్రవహిస్తున్న చెరువులును,కుంటలను పరిశీలించి సింగూరు జలాలను అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పరిశీలించారు. సింగూరు నీటిని అందించేందుకు ఎడమ ప్రధాన కాలువకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన డీ 6వాలువ ద్వార నీటిని విడుదల చేశారు. కోమటి చెరువులోకి సింగూరు జలాలు వచ్చేయలా సర్పంచ్ ప్రత్యేక కృషిసల్పారని ఎమ్మల్యే సర్పంచ్ పనితీరును కొనియాడారు. చౌటకూరు, ఉప్పరిగూడెం, బద్రి గూడెం, శేరిరాంరెడ్డిగూడెం గ్రామాల పరిధిలో వేయి ఎకరాలకు పైగా ఆయకట్ట సాగులోకి వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి సదస్సు

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తిలో ఈనెల 12, 13వ తేదీలలో రెండు రోజుల పాటు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. సదస్సులో నాణాల అధ్యయనం ప్రదర్శన(న్యూమిస్‌మాట్రిక్స్ అండ్ ఎగ్జిబిషన్) అంశంలో సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సును ప్రారంభించి ప్రముఖ వ్యక్తులు ప్రసంగిస్తారని తెలిపారు. దాదాపు 3 వేల సంవత్సరాల నుంచి నేటీ వరకు వివిధ కాలాలలో రాజా వంశాల వారు విడుల చేసిన నాణాలను వాటి తీర తెన్నలను వివరించడం జరుగుతుందన్నారు. సదస్సును కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ప్రారంభిస్తారని తెలిపారు. భారత ప్రభుత్వ చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ జ్యోతి ప్రకాష్ హాజరై నాణాల అధన్యంపై ప్రసంగిస్తారని తెలిపారు.

## జలదిగ్బంధంలో వనదుర్గమ్మ ఆలయం



జలదిగ్బంధంలో వనదుర్గమ్మ ఆలయం

**మెదక్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం జలదిగ్బందంలో మునిగిపోయింది. నాలుగురోజులుగా వర్షాలు కురుస్తుండంతో మంజీరా ప్రాజెక్టులోకి చేరుకోవడంతో ప్రాజెక్టు నుంచి 35వేల క్యాసెక్కులనీటిని విడుదల చేయడంతో ఆలయం నీటమునిగిందని చెప్పవచ్చు. ప్రధాన ఆలయం మూసి వేసి రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆదివారం ఆలయానికి జోగిని శ్యామల చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి జోగిని శ్యామల బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

### ఛలో అసెంబ్లీని విజయవంతం చేయాలి : యుఎస్‌పిసి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, 317 జీవో బాధితులకు స్థానికతకు న్యాయం చేయాలని, పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను, పారిశుద్ధ్య కార్మికులను వెంటనే నియమించాలని, సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ ని అమలు చేయాలనే తదితర డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించే ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్య హాజరై విజయవంతం చేయాలని సంగారెడ్డి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) స్టీరింగ్ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. కావున సంగారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు సీనియర్ ఉద్యమ నాయకులు రాములు, సాయిలు, అనుముల రాంచందర్, లక్ష్మయ్య యాదవ్, సంజీవయ్య, పి భాస్కర్, ఖంరోద్దిన్, విజయ్ భాస్కర్, అశోక్ కుమార్, మల్లికార్జున్, సింహాచలం, మేకల శ్రీనివాస్, కృష్ణంరాజు, సాయిలు చారి, పుండరీకం, దేవేందర్, రాచందర్, గోపాల్, జయరాములు, ఆనందం, సంగారెడ్డి, సిద్దేశ్వర్, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుఎస్‌పిసి నాయకులు

# గుండు వాగుపై వంతెన..ప్రభుత్వ వ్యయం గుండార్పణం..!

### ప్యాచ్ వర్క్‌పేరుతో లక్షల రూపాయల వృధా.. ఉపయోగం శూన్యం.. ఇది ఆర్ అండ్ బి శాఖ నిర్వాకం

**టేక్మాల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**

రోడ్లు భవనాల శాఖ పనితీరు పూర్తిగా అధ్వానంగా మారింది. మాముళ్ల మత్తులో పనులు చేయిస్తూన్నారో లేక నిర్లక్ష్యంతో పనులు చేయిస్తూ మమ అనిపిస్తున్నారో వారికే తెలియాలి.ప్రభుత్వం పనులు చేపడితే అది అందరికీ మేలు జరిగేలా ఉండాలి. కానీ ఆర్ అండ్ బి అధికారుల నిర్వాకం చూస్తే ప్యాచ్ వర్క్ పేరుతో గుండువాగుపై ఉన్న వంతెన నిర్మాణం పనులు నగుబాటును తెస్తున్నాయి. టేక్మాల్ మీదుగా వెళ్లే రహదారిపై నుంచి గుండు వాగు ప్రవాహం పెద్దగా పారుతుంది. వర్షాల కారణంగా రాకపోకలు బంద్ చేస్తారు. కాగా సుమారు 16 కిలోమీటర్ల దూరం నుంచి ప్రవహిస్తున్న గుండు వాగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. వంతెనపై నుంచి వరద నీరు వెళ్లి పూర్తిగా టేక్మాల్ పల్వంచ మధ్య గల వంతెన ప్రమాదస్థాయికి చేరుకుంది. వంతెన మీద నుంచి వెళ్తూ పలువురు ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యారు. టేక్మాల్ సర్పంచ్ సుప్రజ భాస్కర్ సొంత డబ్బులతో వంతెనపై ఉన్న ప్రమాదకర గుంతలలో మట్టిని పోయించిన విషయం తెల్సిందే. కొత్త వంతెన పనులు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు వినతిపత్రాలను అందజేశారు. వినతుల మేరకు ఆర్ అండ్ బి అధికారులు రూ. 7.5 లక్షల తో ప్యాచ్ వర్క్ పేరిట మంజూరు చేశారు. ఈ పనులను చేస్తుంటే కొందరు ప్రజాప్రతినిధులు పనులు ఆపాలని కొరితే కాంట్రాక్టర్ కల్పించుకుని పనులు చేయనియ్యండి ఇవి కేవలం మరమ్మతుల కోసమేనంటూ వంతెనకు మరమ్మతులు చేశారు. దీంతో ఈ ప్యాచ్ వర్క్ వల్ల ఉపయోగం లేకపోగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 7.5 లక్షల గుండార్పణం అయింది అంటూ ప్రజలు వాపోతున్నారు. ఈ నిర్మాణం వల్ల ఉపయోగం లేదు. గుండువాగు యాదవిధిగా వంతెన పై భాగం మీదుగానే ప్రవాహిస్తుంది. రాక పోకలు అగిపోతునే ఉన్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ వ్యయం వృధాగా నీటి పాలు అయిందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



మరమ్మతులు చేసేటప్పుడు (ఫైల్‌ఫోటో)



ఎత్తు పెంచకపోవడంతో వంతెనపై నుంచి పారుతున్న గుండువాగు



ఆకుల సురేందర్‌రెడ్డికి లడ్డూను అందజేస్తున్న కమిటీ సభ్యులు

## గంగమ్మ ఒడిలోకి బొజ్జగణపయ్య

### లడ్డూ కైవసం చేసుకున్న సురేందర్ రెడ్డి

**నాగారం సెప్టెంబర్11,ప్రభాతవార్త:** శివపార్వతి తనయుడు వినాయకస్వామిని నిష్టతో కొలిచిన వారికి శుభ విజయం కలుగుతుందని సంజయ్ భరత్ రాజ్ అన్నారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగర మున్సిపాలిటీ 7వ.వార్డు పరిధిలోని పద్మావతి నిలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి ఘనంగా పూజలు చేశారు.ఈ సందర్భంగా స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని వేలం పాటలో ఆకుల సురేందర్ రెడ్డి,56,116 రూపాయలకు కైవసం చేసుకున్నారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు శోభాయాత్ర నిర్వహించి బొజ్జ గణపయ్యను ఘనంగా గంగమ్మ ఒడిలోకి చేర్చారు.ఈ కార్యక్రమంలో ఆకుల కుటుంబ సభ్యులు మమత, అంజమ్మ,రిషిత,దివిజ,ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్,భరద్వాజ్, శ్రీకాంత్, బుచ్చెంధర్ గౌడ్,ఆనంద్,నర్సింహారెడ్డి, శ్రీనివాస్,రాంబాబు, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## సకల విఘ్నాలు తొలగి శుభాలు కలగాలి

### గణేష్ పూజల్లో వీర్లపల్లి శంకర్



విఘ్నేశ్వరుని పూజల్లో పాల్గొన్న వీర్లపల్లి శంకర్,తదితరులు

**నందిగామ సెప్టెంబర్11,ప్రభాతవార్త :** భక్తి మార్గం ద్వారనే ముక్తి మార్గమని, సకల విఘ్నాలు తోలగి,అందరికి శుభాలు కలగాలని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వీర్లపల్లి శంకర్ విఘ్నేశ్వరుని వేడుకున్నారు. ఆదివారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ యాంత్రిక జీవనానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని ప్రతి ఒక్కరూ దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖశాంతులు విరాజిల్లుతాయన్నారు. వినాయకుని కృపతో అందరూ బాగుండాలి..ప్రజలందరికి మంచి జరగాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,ఎంపిటిసి కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ నాయకులు నవాబ్‌పేట రవిందర్,రాధకృష్ణాగౌడ్, రూప్ సింగ్, శ్రీను నాయక్,చంధర్,సి.కృష్ణా గౌడ్,కుందారం వెంకట్ రెడ్డి, రామస్వామిగౌడ్,జెటావత్ వినోద్ నాయక్,చిల్కమర్రి నర్సింలు, సీతారాం,తార్య తదితరులు ఉన్నారు.

## ఆలయ పునర్నిర్మాణం హర్షదాయకం: మాజీ ఎమ్మెల్యే



మైసమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం కొరకు భూమిపూజ చేసిన మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలోని ప్రతాప సింగారం గ్రామ శివారులో గల గుబ్బరి గుట్ట మైసమ్మ తల్లి అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణం కొరకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తుల భక్తి విశ్వాసాలకు నిలయంగా మారిన గుబ్బరి గుట్ట మైసమ్మ తల్లి అమ్మవారి దేవాలయాన్ని పునర్నిర్మాణం చేయుటతో పాటు కొత్త హంగులతో నిర్మించేందుకు భూమి పూజ కార్యక్రమాలు చేపట్టడం హర్షదాయకమని అన్నారు. భూమిపూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి. శివశంకర్, ఉప సర్పంచ్ అబేదా బేగం, మాజీ ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు మురళీ, స్థానిక నాయకులు బద్దం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలిన ఘననాథులు



లడ్డులను దక్కించుకున్న వెంకటయ్య, అమీర్‌పేట్ గోవర్ధన్‌రెడ్డి

**షాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** వినాయక చవితి ఉత్సవాలల్లో భాగంగా షాబాద్ మండలంలో గణనాథులకు ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. విఘ్నలు తొలగించాలంటూ ప్రజలు, యువకులు ఆదివారం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనానికి తరలివెళ్లారు. షాబాద్ మండల పరిధిలోని మ ల్లారెడ్డిగూడలో లడ్డును మీసాల వెంకటయ్య రూ.1లక్ష51 వేలకు లడ్డును దక్కించుకున్నారు. అదేవిధంగా అదే గ్రామంలో పండ్లను అమీర్‌పేట్ గోవర్ధన్‌రెడ్డి రూ.35వేలకు దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శేఖర్‌గౌడ్, సత్యనారాయణ, జంగయ్య, గణేష్‌గౌడ్, శ్రీనివాస్, ఆంజనేయులు, నర్సింలు, మల్లారెడ్డి, రాజేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రాఘవరెడ్డి, రాజలింగం, రాజేందర్, విక్రమ్‌రెడ్డి, రాజు, సంజీవ, సత్యనారాయణ, జంగయ్య తదితరులు ఉన్నారు.

### రాపిడో ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

భారతదేశంలోని ప్రముఖ బైక్-టాక్సీ,ఆటో సర్వీస్ రాపిడో విశాఖపట్నంలోని తన కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కంపెనీకి చెందిన దాదాపు 80 మంది కెప్టెన్‌లు పాల్గొని రక్తదానం చేశారు. వైజాగ్ మేయర్ గొలగాని హరివెంకట కుమారి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె రక్తదానం చేసిన కెప్టెన్‌లను ప్రశంసించి సర్టిఫికెట్‌లను అందజేశారు. రాపిడో ఆపరేషన్స్ హెడ్ రోహిత్ రాథోడ్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. రక్తదానంపై సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ మన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సాయం చేయడం గురించి అవగాహన కల్పించడానికి హైదరాబాద్‌లో సిపిఆర్ సెష్‌ను నిర్వహించాలని కూడా రాపిడో ఆలోచిస్తోందని తెలిపారు.

# కష్టపడే వారికే పార్టీలో గుర్తింపు : వీర్లపల్లి శంకర్

**నందిగామ సెప్టెంబర్11,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ కన్నతల్లీ లాంటిదని, పార్టీలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వీర్లపల్లి శంకర్ దిశనిర్దేశం చేశారు.ఆదివారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఐసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రకు జనం అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు.భావి ప్రధాని,యువనేత రాహుల్ గాంధీ,టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిల సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సంక్షేమ పథకాల పేరుతో అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ సర్కారు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తుండంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని,ఊరూర ప్రజల సమస్యలను ఎప్పటిప్పుడు తెలుసుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ,ఆరాచకాలు, అక్రమాలు ప్రజలకు తెలియజేప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో



రంగాపూర్‌లో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,ఎంపిటిసి కొమ్ము కృష్ణ,జ్ఞానేశ్వర్, తార్య రూప్‌సింగ్,శ్రీను నాయక్,చంధర్ వినోద్ తదితరులు ఉన్నారు.

# అసైన్డ్ భూమి సమితి ముఖ్య నాయకుల సమావేశం

### జిల్లా, మండల కమిటీలు పూర్తి చేయాలి : ఉప్పరి శ్రీనివాస్

**మొయినాబాద్ సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం మొత్తం జిల్లా మరియు మండల కమీటిలను పూర్తిచేయాలని అసైన్డ్ భూమి అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మొయినాబాద్ మండలంలోని హోటల్ తాజ్‌డ్రైవ్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గతంలో అసైన్డ్ భూమి సమితి కార్యవర్గ మండల, జిల్లా కమీటీలు పూర్తిగా నియమించలేదని ఆదివారం ముఖ్యనా యకులకు మరియు కార్యకర్తలకు మండల జిల్లా నాయకులకు పూర్తి బాధ్యతలు అప్పగించామని, వారు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా ఉప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో చాకలి ఐలమ్మ పోరాటం మల్లి రూపుదిద్దుకుంటుందని అది తెలంగాణ రాష్ట్ర అసైన్డ్ భూమి సమితితోనే సాధ్యమన్నారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటి, గ్రామ కమిటీల అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పోరాటం మన కోసం కాదని తెలంగాణలో ని రైతల కోసమని దేశంలో రైతు పచ్చగా ఉంటేనే దేశంలో అందరు పచ్చగా ఉంటారని తెలిపారు. అలాంటి రైతుకు పోడుభూములు, అసైన్డ్ భూముల పై పట్టాలియాల్సిందేనని అన్నారు. లేదంటే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వకపోతే మరో తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటం చూస్తారన్నారు. ఈ పోరుకు అన్ని పార్టీలు మద్దతు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు మాల రాజు, ఉపాద్యాక్షులు క్యామ రవిందర్ యాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్ కంజర్ల ప్రవీణ్ కుమార్, ప్రధానకార్యదర్శి హరికృష్ణ రెడ్డి, కార్యదర్శులుగా కోళ్ల శివకుమార్, అమ్డాపూర్ మురళి, రఘుగౌడ్, వివిధ గ్రామ అద్యక్షులుగా మానుక ప్రవీణ్, సందీప్ కుమార్, శ్యామ్, తమ్మాలి భరత్, కంజర్ల నవీన్, చేవెళ్ల మండల ఇన్చార్జిగా గోల్ల అంజనేయులు యాదవ్, తధితరులు పాల్గోన్నారు.



వినియకులకు స్వాగతం పలుకుతున్న నాయకులు

## శంషాబాద్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం

### అడుగడుగునా స్వాగత వేదికలు ఏర్పాటు చేసిన నాయకులు

**శంషాబాద్ సెప్టెంబర్11,ప్రభాతవార్త:** శంషాబాద్ మున్సిపల్ పరిధిలో నవరాత్రి ఉత్సవాల అనంతరం శనివారం రాత్రి వినాయక నిమజ్జనాన్ని జరిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వినాయకులను మండపాలను కన్నుల పండుగగా అలంకరించి భజనలు చేస్తూ అందుకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ మరికొందరు బ్యాండ్ మేళాలతో ఊరేగింపు నిర్వహించారు. ప్రతి ఏటా నగరంలో నిమజ్జనం చేసిన అనంతరం మరుసటి రోజు శంషాబాద్‌లో వినాయక నిమజ్జనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది,శనివారం రాత్రి ఆర్‌బి నగర్,సిద్దాంతి,సాతంరాయి,పోచమ్మ గడ్డ,నర్సింగ్ మందిర్,జండా చౌరస్తా,గొల్లగడ్డ ,కాపుగడ్డ ,సాయిబాబా నగర్,అరవింద్ కాలనీ,రాళ్లగూడ, కుమ్మరి బస్తీ,సిద్ధేశ్వర కాలనీ,వీకర్ సెక్షన్ కాలనీ తదితర బస్తీలలోని వినాయక విగ్రహాలను ఊరేగింపుగా వాహనాల్లో తరలించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,బిజెపి నాయకులు దారి పోడుగునా స్వాగతం మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ఊరేగింపులను ఆహ్వానించారు.పెద్దసంఖ్యలో తరలివచ్చిన గణనాథులను శంషాబాద్‌లోని కాముని చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు,పాల్గొని వినాయక విగ్రహాలపై పూలు చలి స్వాగతం పలికారు.

## రూ. లక్ష ముప్పై వేలు పలికిన వినాయకుడి లడ్డు



లడ్డును కైవసం చేసుకున్న రాత్లావత్ పాండు

**శంషాబాద్ సెప్టెంబర్11,ప్రభాతవార్త :** మున్సిపల్ పరిధిలోని సాతంరాయి బంజారా కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డు లక్ష 30 వేల రూపాయలకు రాత్లావత్ పాండు సొంతం చేసుకున్నారు. సాతంరాయి బంజారా కాలనీలో గత తొమ్మిది రోజులుగా నవరాత్రి పూజలు అందుకున్న గణేష్‌ని చేతిలోని లడ్డు వేలం వేశారు.శనివారం రాత్రి జరిగిన వేలం పాటలో రాత్లావత్ పాండు లక్ష ముప్పై వేల రూపాయలకు దీన్ని కైవసం చేసుకున్నాడు.స్థానిక కౌన్సిలర్లు బద్రునాయక్ ,పోతుగంటి సునీత దయానంద్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు.బంజారా సంప్రదాయం ప్రకారం భక్తిగీతాలు ఆలపించి భోజనాలు చేశారు.అనంతరం వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు.

## దేవుని పడకల్ గ్రామంలో అన్నదానం



**తలకొండపల్లి సెప్టెంబర్11,ప్రభాతవార్త :** దేవుని పడకల్ గ్రామంలో భజరంగదల్ యూత్ అసిసోయేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి సర్పంచ్ శ్రీశైలం హాజరై ప్రారంభిం చారు.అన్నదానంలో భజరంగదళ్ యూత్ యువకులు,గ్రామపెద్దలు, తదితరులు ఉన్నారు.

## చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

### ఎస్‌కెటిఎస్ డైరెక్టర్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి

**తాండూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నప్పటి నుంచి చదువుతో పాటు నాయక త్వ లక్షణాలను పెంపొందించుకోవాలని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్లు ద్యావరి విష్ణు వర్ద న్‌రెడ్డి, సర్వోత్తంరెడ్డిలు అన్నారు. తాండూరు పట్టణం సాయిపూర్ రోడ్డు మార్గంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పాఠశాల విద్యార్థి నాయకులతో పాటు వివిధ విభాగాలలో విద్యార్థి సంఘం నాయకులను ఎన్నుకొన్నారు. శనివారం ఎస్‌కెటిఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని తులసిగార్డెన్‌లో పాఠశాల డైరెక్టర్లు ద్యావరి విష్ణువర్దన్‌రెడ్డి, సర్వోత్తంరెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. అదేవిదంగా పాఠశాలలో సేవలు అందిస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ.. కరోనా విపత్కర సమయంలో పాఠశాల యాజమాన్యానికి సహాకరించి, వెన్నుదన్నుగా నిలిచినందకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



విద్యార్థి నాయకులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న విద్యార్థులు

అదేవిదంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలతో పాటు ఓటు హక్కు వినియోగించుకోవడం పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు, క్రమశిక్షణ, నాయకత్వం, ప్రశ్నించే తత్వం ఏర్పడుతుందని, వారిలో భయం తొలిగిపోతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జయవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గోన్నారు.



భక్తులకు అన్నదానం చేస్తున్న చైర్మన్ కొండల్ రెడ్డి తదితరులు

## అన్నోజిగూడలో అన్నదాన కార్యక్రమాలు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో పలు వినాయక మండపాల వద్ద ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. గ్రామంలోని సూర్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా వేలం పాటలో లడ్డూ ధర ఒక లక్షా 55 వేల 500 రూపాయలు పలికింది. ఈ లడ్డూను చైర్మన్ సోదరుడు బోయపల్లి సత్తిరెడ్డి లక్షా 55 వేల 500 రూపాయలకు దక్కించుకున్నట్లు తెలిపారు. గ్రామంలోని లక్ష్మీనర్సింహ కాలనీ, ఇందిరా నగర్ కాలనీ, ఎల్ఐజీ కాలనీలతో పాటు క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్, కనకమామిడి ఫామ్‌హౌస్‌లో

## ప్రభుత్వ లాంచనాలతో హిరో కృష్ణంరాజ్ అంతక్రియలు

**మొయినాబాద్ సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** సిని నటుడు క్రిష్ణం రాజ్ ఆదివారం ఉదయం 3 గంటలకు హైద్రాబాద్ ఏఐజి ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు, ఆదివారం ఆయన మృతదేహం జూబ్లిహిల్స్‌లోని తన నివాసంలో ఉంచారు. పలువురు అదికారులు. నాయకులు నివాళ్లులు అర్పించారు. ఆయన అంతక్రియలు హైద్రాబాద్ ప్రక్కన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామ పరిధిలోని కృష్ణంరాజ్ ఫామ్‌హౌస్‌లోని అంతక్రియలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు, అంతక్రియల కోసం కనకమామిడిలోని ఆయన ఫామ్ హౌస్‌లో ఆదివారం ఏర్పాట్లు జరుగుతున్నాయి. నటుడు కృష్ణంరాజ్ అంతక్రియలు ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించన్నుట్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు అంతక్రియలు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేశ, రాష్ట్ర వివిధ పార్టీల నాయకులు పలువురు మంత్రులు నటుడు కృష్ణంరాజ్ అంతక్రియల్లో పాల్గోననున్నట్లు తెలిపారు.

## రాయిలాపూర్‌లో రూ 1,40,501 లకు వినాయక లడ్డు



వినాయక లడ్డును దక్కించుకున్న శ్రీనాథ్‌రెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో వినాయక లడ్డును ఓ భక్తుడు అధికమొత్తానికి దక్కించుకున్నాడు. గ్రామంలో శివశంకర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన సందర్భంగా లడ్డును వేలం పాటు వేయగా అల్వాల్‌కు చెందిన బొబ్బిలి శ్రీనాథ్‌రెడ్డి రూ 1,40,501 లకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజి ఉప సర్పంచ్ గోపాల్‌రెడ్డి, శివశంకర యువజన సంఘ సభ్యులు, శ్రీనాథ్‌రెడ్డి కుటుంబీకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పత్తిపంట నష్టంపై తీసుకోవలసిన చర్యలు

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్11,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా తీవ్రస్థాయిలో కురుస్తున్న వర్షాల కారణంగా పత్తిపంటలకు తీవ్రంగా నష్టం జరిగిందని రైతులు తీసుకోవాల్సిన చర్యలపై వ్యవసాయ అధికారులు పలుసూచనలను తెలిపారు.రైతులు తీసుకోవాల్సిన చర్యలపై వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ పత్తిపంటలో ఆకులకు ఏర్పాడిన మచ్చలు,పసుపు పచ్చగా లేదా ఆకులు రాలడం,బూజుగా మారితే కార్బెన్డిజం,మంకోజబ్ మందులను ఉపయోగించాలన్నారు.కొమ్మలు,ఆకులపై నల్లమచ్చలు ఏర్పాడితే కాపర్ ఆక్సిక్లోరైడ్, స్రైప్టోస్రైక్లింగ్‌ను గ్రాముకు ఒక లీటర్ నీటిని కలిపిస్ప్రేచేయాలని వారు సూచించారు. ఏఈఓలు ఇసాక్,శైలజ,రేణుక,తదితరులు పాల్గోన్నారు.




జరిగిన నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి సమావేశంలో ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి

## అమృతోత్సవ సమితి ఉప్పల్ భాగ్ నూతన కమిటీ ఎన్నిక

**మేడిపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి ఉప్పల్ భాగ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగరంలోని బండి కన్వెన్షన్ హాలులో ఆదివారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఎన్నికలో సమితి ఉప్పల్ భాగ్ గౌరవాధ్యక్షుడిగా మహాత్మాగాంధి యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ గంగాధర్ వెంకటయోగి, అధ్యక్షుడుగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ అంకం శంకర్, ఉపాధ్యక్షురాలుగా అడ్వకేట్ పల్ల రాధిక, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కుమారస్వామి, సంఘటనా కార్యదర్శిగా రమాదేవి కులకర్ణి, కార్యదర్శులుగా రమ్య గోగుల, డాక్టర్ నరేష్, డాక్టర్ సుశీల్‌కుమార్‌రెడ్డి, కల్పనారెడ్డి, గౌరవ సభ్యులుగా దక్షిణామూర్తి, మాధవి, చంద్రశేఖర్, శ్రీకాంత్, లక్ష్మారెడ్డి, రాంచందర్, రాజేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. నైజాం చరిత్ర పూర్వాపరాలు, ఆకృత్యాలు, తెలంగాణ విముక్తి గురి ంచి వివరించారు. ఉప్పల్ భాగ్ అధ్యక్షులు అంకం శంకర్ మాట్లాడుతూ.. ఏడాది పాటు జరుగనున్న అమృతోత్సవ కార్యక్రమాలను వెల్లడించారు.

## కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త:** మండలంలోని కాచవాని సింగారం గ్రామంలో ఆదివారం ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి కమ్యూనిటీ హాలు నిర్మాణం కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. గ్రామ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన భూమిపూజ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు స్థానిక నాయకులు బస్వరాజ్ గౌడ్, కాసుల వెంకటేశ్, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే టిఆర్ఎస్‌కు శ్రీరామ రక్ష

### రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

**ఆమగనల్లు, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్ని అవరోధాలు ఎదురైన ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యతినిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ వినూత్న పథకాలకు శ్రీకారం చుడుతున్నారని ఆయన కొనియాడారు.

## కామర్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

**శంషాబాద్ సెప్టెంబర్11,ప్రభాతవార్త :** శంషాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కామర్స్ జూనియర్ లెక్చరర్ పోస్టు ఖాళీగా ఉన్నదని ప్రిన్సిపల్ మాధవరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కామర్స్, ఎన్కాంలో 50శాతానికి పైగా మార్కులు వచ్చి బోధనలో అనుభవము న్న వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ నెల 13వ తేది వరకు కాలేజీలో దరఖాస్తు చేసుకోవాలని 14వ తేదిన అభ్యర్థుల ఎంపిక నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ మాధవరెడ్డి తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న మక్కా ఆసుపత్రి వైద్య నిపుణులు

**ఆమనగల్లు, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. దాదాపు 100మంది శిబిరానికి హాజరై శుక్లాలను పరీక్షించుకున్నారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన శ్రీ సాయి ఆప్టికల్ ఐ క్లినిక్, హైదరాబాద్ పహాడి షరీఫ్ ప్రాంతానికి చెందిన మక్కా కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. బస్టాండ్ ఉన్నత పాఠశాల ఆవరణలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆధునిక వైద్య పరికరాలతో నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించారు. నేత్రాల ఆరోగ్య సూత్రాలు వివరించారు. కంటి ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపరాదని తెలిపారు. కాగా నేత్ర లోపం ఉన్నవారిని గుర్తించి అవసరమైన వారికి మక్కా ఆసుపత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సాయి ఆప్టికల్స్ ఆమనగల్లు కంటి వైద్య నిపుణులు కొత్ర మల్లేశ్, సౌద్ బజార్ అబ్దుల్ రహ్మాన్ మొహీజ్, సమ్రీన్, ఉమన్నా, సభా, శిరీమ్, ఏబిఏ క్లబ్ ప్రతినిధులు కృష్ణనాయక్, ఎంగలి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత



ఇంటి నిర్మాణానిక సిమెంట్ అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి సెప్టెంబర్11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం వడ్ల ప్రమీల,ముంత బిక్షపతిల ఇంటి నిర్మాణానికి సిమెంట్,తదితర సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్ సౌడమోనీ వెంకటయ్య,శ్రీధర్ గుప్తా,రాములు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసిని కలిసిన ఫుల్‌సింగ్ తండా యువకులు

**తలకొండపల్లి సెప్టెంబర్11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని ఫుల్ సింగ్ తండా గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం తండా యువకులు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఫుల్‌సింగ్ తండా అభివృద్ధికి నిధులు కేటాయించాలని యువకులు కోరారు.ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ....ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అదే విధంగా జడ్పిటిసి నిధుల నుంచి సిసి రోడ్డు నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు,జడ్పిటిసిని కలిసిన వారిలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,సర్పంచ్ లలిత రాజు,ఉప సర్పంచ్ శీను వార్డు మెంబర్ మెగావత్ శీను,యువకులు తిరుపతి జగన్, ట్రాక్టర్ సీను,మెగా వత్ రాజు,శీను రమేష్,శీను,గోపాల్, శంకర్, తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంపై మున్సిపల్ అధికారుల చేతివాటం

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:
ప్లాస్టిక్ వినియోగించకుండా వంద శాతం నిషేధించడం జరుగుతుందని మున్సిపల్ అధికారులు చెబుతున్న మాటలకు ఆచరణలో చూపుతున్న శ్రద్ధకు ఎక్కడ పొంతన లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. అదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదాంలో ప్లాస్టిక్ వస్తువులు లభించినప్పటికీ మున్సిపల్ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నమ్మదిగన సమాచారం మేరకు శనివారం సాయంత్రం మున్సిపల్ అధికారులు పాత చేపల మార్కెట్‌కు వెళ్లే దారిలోని ఓ గోదాంపై దాడిచేసి గోదాంలో నిల్వ చేసిన ప్లాస్టిక్ వస్తువులను సీజ్‌చేయకుండా యజమానిపై చర్యలు తీసుకోకుండా వదలివేయడం ఏమిటని ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు రంగంలోకి దిగి ఎలాంటి జరిమానా విధించొద్దని సూచించడంతో అధికారులు వెళ్లిపోయినట్లు ఆరోపించారు. పట్టణంలో చిరు వ్యాపారుల వద్ద చిన్న పాటి ప్లాస్టిక్ వస్తువులు లభిస్తే వెంటనే వేలాది రూపాయాల జరిమానా విధించే మున్సిపల్ అధికారులు గోదాంలో ప్లాస్టిక్ వస్తువులు పెద్దఎత్తున్న నిల్వ చేసిన వాటిని సీజ్ చేయకుండా గోదాం యజమానికి జరిమాన విధించకుండావెళ్లిపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. హరిత హారం అధికారిగా పని చేస్తున్న అధికారి అవినీతికి అంతుతంతు లేకుండాపోతుందన్నారు. మామూళ్ళు ఇచ్చినవారిని వదిలిపెడుతూ చిన్నపాటి వ్యాపారులకు మాత్రం జరిమానాలు విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తంచేశారు.

రాజనర్సు మాజీ చైర్మన్‌గా మారిన తానే చైర్మన్‌గా వ్యవహరి స్తున్నారని.. దీనికి మున్సిపల్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. ఒరపక్క మంత్రి సిద్దిపేటను ఆకు పచ్చని పట్టణంగా మార్చడంతో పాటు ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించడానికి కృషి చేస్తుంటే మున్సిపల్ అధికారులు మాత్రం ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. ప్లాస్టిక్ నిల్వ చేసిన గోదాంలో దాడులుచేసి చేతులు దులుపుకున్న అవినీతి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేకుంటే అందోళనలు చేస్తామన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ నిషేధానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు.


మాట్లాడుతున్న అత్తు


మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రతినిధులు

## ఛలో అసెంబ్లీని విజయవంతం చేయాలి

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని 317 జీవో బాధితులకు స్థానికత ఆధారంగా న్యాయం చేయాలని, విద్యా వలంటీర్లను, పారిశుధ్య కార్మికులను వెంటనే నియమించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సంఘం ప్రతినిధులు చిట్యాల విజేందర్‌రెడ్డి, షేక్‌వలి అహ్మద్, రాజిరెడ్డి తెలిపారు. అదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యారంగ పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర రాజధాని హైదారాబాద్‌లో నిరవధిక నిరాహార దీక్షలతో దీర్ఘకాలిక పోరాటాలకు సిద్దపడగా ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో ఛలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదగిరి, మలికార్జున్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లన్నస్వామి ఆలయం


పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి ఆలయానికి అదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. అదివారం సెలవు దినం కావడంతో భక్తులు తమ పిల్లాపాపలతో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మరి కొందరు భక్తులు స్వామి వారికి అభిషేకం నిత్య కళ్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాట మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్దలతో బోనం సమర్పించారు. మరి కొందరూ రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

## తంజిముల్ మసాజిద్ అధ్యక్షుడిగా జావిద్

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** సిద్దిపేట తంజిముల్ మసాజిద్ ఎన్నికలు అదివారం నిర్వహించారు. తంజిముల్ మసాజిద్ అధ్యక్షులుగా అజంఅలీ జావిద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ పడగా మహమ్మద్ యూసుఫ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జావిద్ మాట్లాడుతూ తంజీం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎన్నికల అధికారులుగా మహమ్మద్ జుబేర్‌హుస్సేన్, ఇబ్రహీం సలీమ్, మహమ్మద్ అబ్దుల్ వహీద్, ఎంఎ ఖాదర్, జైనుద్దిన్‌లు వ్యవహరించారు. నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను మతపెద్దలు సన్మానించారు.

## మున్నూరు పటేల్ సంఘం దౌల్తాబాద్ గ్రామ కార్యవర్గం ఎన్నిక


దౌల్తాబాద్ గ్రామ మున్నూరు పటేల్ సంఘం నూతన కార్యవర్గం

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** మున్నూరు కాపు పటేల్స్ సంఘం దౌల్తాబాద్ గ్రామకార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్నూరు కాపు పటేల్ సంఘం గ్రామ అధ్యక్షుడిగా ఆది పెద్ద వెంకన్న పటేల్, ప్రధాన కార్యదర్శిగా ఆది బాలకృష్ణ పటేల్, ఉపాధ్యక్షులుగా ఆది వేణుగోపాల్ పటేల్, ముచ్చమర్రి శ్రీనివాస్‌పటేల్, కార్యవర్గ సభ్యులుగా ముచ్చమర్రి సత్యనారాయణపటేల్, శెగ్గారి భైరవయ్య పటేల్, బుద్ద రమేష్ పటేల్, నాయిని రాజగోపాల్ పటేల్, సలహాదారులుగా ఆది శివరాములు పటేల్, ఆది నరసింహులు పటేల్, ఆది జగన్‌పటేల్, సమన్వయ కర్తగా ఆది ముకుందం పటేల్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆది వెంకన్న మాట్లాడుతూ..మున్నూరు కాపు సంఘం పటిష్టత కోసం పనిచేస్తానని, సామాజిక సేవ కార్యక్రమాల్లో తమ సంఘం పాల్గొని అందరికి మార్గదర్శకంగా నిలిచేలా చూస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలి : సిఐ కిరణ్



మాట్లాడుతున్న హుస్నాబాద్ సీఐ కిరణ్

**హుస్నాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిఐ ఎర్రల కిరణ్ అన్నారు. ఆదివారం స్వచ్ఛ గురుకులాల కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లలగడ్డ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీధర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ గురుకులాల కార్యక్రమం నిర్వహించినప్పుడే కాకుండా ప్రతీ రోజు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. పరిసరాలు శుభ్రంగా లేకపోవడంవల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ఇప్పటినుండే విద్యార్థులు క్రమశిక్షణతో జీవించాలని ఆకాంక్షించారు.

**విద్యార్థిని సన్మానించిన సీఐ...**

హుస్నాబాద్ పట్టణంలోని మైనార్టి గురుకుల పాఠశాలవిద్యార్థిని సావుల సహస్ర పుట్టిన రోజు వేడుకలు పాఠశాలలో నిర్వహించగా సీఐ ఎర్రల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న తనంలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్యసాధనకు కృషిచేసి తల్లి తండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛ గురుకులాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం చివరి రోజు విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలలు ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లలగడ్డ గ్రామంలో గల గురుకుల పాఠశాలలో తరగతి గదులు, టాయిలెట్లు, మైదానం శుభ్రం చేసుకోవడంతో పాటు చెట్ల పొదలను, చెత్తను తొలగించడం, పరిశుభ్రత నిర వ్రహించామన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ స్వచ్ఛ గురుకులాల నినాదాన్ని ప్రతీ రోజు పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేసిన మంత్రి

**మర్కుక్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన లింగచారి ఆసుపత్రి ఖర్చులనిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సహకారంతో మంజూరైన రూ.50వేల చెక్కును ఆదివారం మంత్రి హరీశ్‌రావు చేతులమీదుగా ఎంపిపి పాండుగౌడ్‌తో కలిసి లబ్దిదారునికి మంత్రి స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పాండుగౌడ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, నిత్య ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తున్న మంత్రి హరీశ్‌రావును ఆదర్శంగా తీసుకొని మండలంలో పనిచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావులకు మండలం తరపున ఎప్పుడూ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఎంపి పరామర్శ

**దుబ్బాక, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంటు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అదివారం పలు బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. దుబ్బాక మండలపరిధిలోని ఎనగుర్తికి చెందిన మాజీ సర్పంచ్ లింబాద్రిగౌడ్ సోదరుడు స్వామిగౌడ్ ఇటీవల మృతి చెందగా ఎంపి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బొప్పాపూర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు కమలాకర్‌రావును పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ....


గజగట్లపల్లిలో వృధాగా పడిఉన్న వరి జల్లెడ యంత్రం

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాలు మూత పడి నెలలు గడుస్తున్నా .. అక్కడ ఏర్పాటుచేసి వరిజల్లె యంత్రం కేంద్రం వద్ద ఎండకు ఎండుతూ వానకు తడుస్తుంది. చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రం వద్ద నెలలు తరబడి వరి జల్లెడ యంత్రం నిరుపయోగంగా పడి ఉంది. యంత్రం చక్రాలు మట్టిలో పేరుకు పోయి నీట మునిగింది. మళ్లీ కొనుగోళ్ల ప్రారంభమైతేనే వాటి వినియోగం గుర్తోస్తున్నట్లుంది అధికారులకు. ఈ యంత్రంలో వడ్లను పోసినప్పుడు వాటి లోని దుమ్మును వడ్లను వేరు చేస్తుంది. దీని విలువ సుమారు రూ.80వేలకు పైనే ఉం టుంది. అధికారులు స్పందించి యంత్రాన్ని తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వీఆర్ఏల ముందస్తు అరెస్టు



చిన్నశంకరంపేటలో పోలీసుల అదుపులో ఉన్న మండల వీఆర్ఏలు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** వీఆర్ఏల పె స్కేల్ జీవో అమలు కాదనే మనస్తాపంతో నల్గోండ జిల్లా పుట్టపల్లి గ్రామం వీఆర్ఏ వెంకటేశ్వర్లు ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఆదివారం వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్‌తోపాటు వీఆర్ఏలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. వెంకటేశ్వర్లు అంత్యక్రియలకు వెళ్తున్నారన్నా సమాచరంతో పోలీసులు అరెస్టుచేసి చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. 49 రోజులపాటు వీఆర్ఏలు పాల్గోన్న సమ్మెలో వీఆర్ఏలు చనిపో తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై గడ్డం మైపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

జిన్నారం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:
బతుకు దెరువు కోసం వలస వచ్చి పనులు చేసుకుంటూ జీవిస్తున్న వ్యక్తి మనస్థాపంతో మృతి అంత్యక్రియలకు కేజేఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించింది. శనివారం సాయంత్రం బీహార్ రాష్ట్రానికి చెందిన రోషన్‌కుమార్ (20) తిరిగిరాని లోకాలకు చేరిపోయాడు. రోషన్‌కుమార్ అంత్యక్రియల కోసం కేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంఘ సేవకుడు, సామాజిక వేత్త, కేజేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీజెపి నాయకులు ఆనంద్‌కృష్ణారెడ్డి అంతక్రియలకు ఆర్థిక సహాయం అందించి ఆపదలో ఉన్న వారికి తామున్నామంటూ అభయం కల్పించారు.


బండారుపల్లి అంగన్‌వాడీలో పోషణమాసం ఉత్సవాలునిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా పోషణ మాసం ఉత్సవాలు

**తొగుట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బండారుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అదివారం పోషణ మాసం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతులు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం.రమేష్, అంగన్‌వాటీ టీచర్లు రాణమ్మ, రేణుక, మరియారాణి, హెల్పర్లు విజయ, వరవ్వ, రజియా, ఎఎన్ఎం కృష్ణ వేణి, అశ కార్యకర్త కవిత పాల్గొన్నారు.

## ఘనంగా గన్నెమ్మ బస్తి వినాయక నిమజ్జనం

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** పట్టణంలోని గోనేమ్మబస్తీలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని శనివారం రాత్రికి నమర్జనం చేశారు. బస్తావాసుల వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భజనలు చేస్తూ, ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ ఎకదంతుడిని ఊరేగిపుగా తీసుకుపోయి గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ సందర్భంగా గణపతి మండపం వద్ద నిర్వహించిన లడ్డు వేలం పాటలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేలంలో పాల్గొన్నారు. రూ. 36వేలు మైలారం లావణ్య వేలంలో లడ్డును దక్కించుకున్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు, టిఆర్ఎస్ నాయకులు, బస్తా వాసులు పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : ఎస్ఐ

**న్యాల్‌కల్, సెప్టెంబరు 11, ప్రభాతవార:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్ సూచించారు. పురాతన ఇండ్లలో ఉండకుండా సురక్షిత ఇండ్లలో ఉండేలా చూసుకోవాలన్నారు. పొంగుతున్న చెరువులు,వాగులు, నదులు, రిజర్వాయర్ల వద్దకు వెళ్లకుండా ఉండాలని,వెళితే జాగ్రత్తగా మసులుకోవాలని సూచించారు. వర్షం కురుస్తున్న తరుణంలో చెట్లకింత ఉండకూదని వివరించారు. రహదారులపై ప్రయాణిస్తున్న వాహన చోదకులు నిదానంగా తమ వాహనాలను తోలాలని గుర్తు చేశారు. అత్యవసరమైతే ప్రజలు 100కు సమాచారం అందించాలని ఎస్సై వినయ్‌కుమార్ మండల ప్రజలకు సూచించారు.

## జడ్‌పిటిసిని పరామర్శించిన ఎంపీ

నిజాంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:
జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, నిజాంపేట మండల కేంద్రానికి చెందిన జెడ్పిటిసి పంజా విజయ్‌కుమార్ తండ్రి పంజా బాలయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం నాడు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, నిజాంపేట మండల కేంద్రంలోని వారి స్వగృహంలో వారిని వారి సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూమి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, రెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ మ్యాకల పరేమేష్ పాల్గొన్నారు.


జెడ్పిటిసిని పరామర్శిస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి గవ్వలపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు... గ్రామానికి చెందిన కొంక రజిత, యాదగిరిలు కూలీపనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. యాదగిరి(40) నిత్యం గ్రామ శివారులోని చెరువులో చేపల వేటకు వెళ్లి వస్తుండేవాడని, ఎప్పటిలాగే శనివారం సాయంత్రం చేపల వేటకు వెళ్లి అర్థరాత్రి అయిన ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టూ పరిసర ప్రాంతాలలో వెతికినా యాదగిరి ఆచూకీ దోరకలేదు. ఆదివారం ఉదయం గ్రామస్తులు చెరువు కట్టపై చెప్పులు కనిపించడంతో అనుమానం వచ్చి చెరువులో గాలించగా యాదగిరి మృతదేహం లభ్యమైంది. భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఆకుల రజిత

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. ఆదివారం రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 15వ వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం 10 గంటల పది నిమిషాల కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు తమ పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంతే కాకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ ఫౌడర్, మాలతీన్, దోమల నివారణ మందు, ఆయిల్ బాల్ స్ప్రే చేయించారు. ప్రతీ ఆదివారం రోజున పట్టణ ప్రజలందరూ ఒక పది నిమిషాలు తమ ఇండ్లు, పరిసర ప్రాంతాలలో శుభ్రం చేసుకోవాలని, పాత్రలలో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే పది నిమిషాల కార్యక్రమం ద్వార తమతో పాటు ఇంటిపక్కవారు సైతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యలాంటి వ్యాదుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చన్నారు.

ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, నాయకులు బాషుమియా, సారయ్య, సమ్మయ్య, శంకర్, వీరా చారి, ఇంతియాజ్, మున్సిపల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్య, మున్సిపల్ ఎస్ఐ నాగరాజు, ఎన్విరాన్‌మెంట్ ఇ ంజనీర్ రవికుమార్ పాల్గొన్నారు.


పరిసరాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న


పోలీసుల అదుపులో విఆర్‌ఎల దృశ్యం

## విఆర్‌ఎల ముందస్తు అరెస్టు

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని విఆర్‌ఎలు 49 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో శనివారం రోజున నల్లగొండ జిల్లా ఉట్లపల్లి విఆర్ఎ మానసికంగా ఆందోళన చెంది ఆత్మహత్య చేసుకోగా ఆయన అంత్యక్రియలకు రాష్ట్రంలోని విఆర్‌ఎలు హాజరుకాకుండా ఉండేందుకు ఆదివారం రోజున హుస్నాబాద్ విఆర్‌ఎలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శివసేన పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ అయిలేని మల్లిఖార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విఆర్‌ఎలు సమ్మె నిర్వహిస్తున్నా కనీసం ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైన విఆర్‌ల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## డాక్టర్ హుస్సేన్‌కు రెడ్ క్రాస్ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడి పురస్కారం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్‌గా రాజనీతి శాస్త్ర సహాయాచార్యులుగా పనిచేస్తున్న డా॥కె.హుస్సేన్‌క బోధన, సామాజిక సేవను గుర్తించి రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకునిగా పురస్కారానికి ఎంపికయ్యారు. దీంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో శనివారం రాత్రి హైదారాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేం ద్రంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జెఎన్‌టియూ వైస్ చాన్సలర్ ప్రొ॥ కట్టా నర్సింహ్మారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గౌరవాధ్యక్షులు మామిడి బీమ్‌రెడ్డి చేతుల మీదుగా డా॥హుస్సేన్ పురస్కారాన్ని అందుకున్నారు. డా॥ కె.హుస్సేన్ గత 22 యేండ్లుగా విద్యా బోధన చేస్తూ ఉత్తమ ఫలితాలను రాబట్టడంతో పాటు ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా బోధన రంగంలో నిత్యం మారుతున్న కాలానికి అనుగుణంగా అధునిక సాంకేతిక పరికరాల సహాయంతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బోధన చేస్తున్నారు. కాగా రక్తదానం వలన కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ 47 సార్లు రక్తదానం చేశారు. 13 రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉత్తమ అధ్యాపకునిగా ఎన్నికైన హుస్సేన్‌ను కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్.ప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు అభినందించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

**హుస్నాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన గృహాలు ఉన్నట్లయితే వాటిలో నివసించే ప్రజలను అధికారులు, ప్రజాప్రతినిధులు సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అందుబాటులో ఉండాలని సూచించారు.

## దుబ్బాకలో పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అదివారం పర్యటించారు. దుబ్బాక మున్సిపాలిటీలోని 14వ వార్డులో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను నూతనంగా నిర్మించిన గద్దెపై ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఫోన్‌లో అదేశించారు. నిరుపయోగంగా ఉన్న స్తంభాలు ప్రజలకు ఇబ్బందిగా మారడంతో వెంటనే వాటిని తీసివేయాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పెన్సింగ్ ఏర్పాటు చేసి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రెండు రోజుల్లో పనులు పూర్తి చేయాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాల పనులు పూర్తి చేయకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అయన వెంట పార్టీ శ్రేణులు ఉన్నారు.

## గణపతి నిమజ్జనంలో పాల్గొన్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి


చేబర్తిలో గణనాథున్ని దర్శించుకుంటున్న ప్రతాప్‌రెడ్డి తదితరులు

**మర్కుక్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తిలో ఆదివారం గణపతి నిమజ్జన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సర్పంచ్ అశోక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులు ప్రతాప్‌రెడ్డిని శాలువాతో సన్మానించి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం నిమజ్జన ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాములు, నాయకులు మల్లేశం, నర్సింలు, చిన్నికృష్ణ, శ్రీనివాస్, కుమార్, వెంకటేశ్, లక్ష్మయ్య, ఆలయ నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**అక్కన్నపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** మండలంలోని బోదన్‌వాగు తండాకు చెందిన గుగులోతు బీకాంత్‌నాయక్ శనివారం రాత్రి గుండెపోటుతో మరణించాడని విషయం తెలుసుకున్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు దరావత్ తిరుపతినాయక్ ఆదివారం రోజున వారి అంత్యక్రియలకు హాజరై దహణ సంస్కరణ నిమిత్తం రూ 4వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు జవహార్‌లాల్ నాయక్, రాజునాయక్, తిరుపతినాయక్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి మృతి

**చేర్యాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఓవ్యక్తి చేసిన అప్పులు తీర్చలేక పురుగుల మందు త్రాగి మృతి చెందిన సంఘటన పట్టణంలో జరిగింది. మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన పాక నాగరాజు (40) వృత్తి: కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడని మూడు సంవత్సరాల క్రితం నూతన ఇంటి నిర్మాణం కొరకు ప్రయివేటు బ్యాంకులో సుమారు రూ.10లక్షలు, మిగతా కొంత డబ్బు బయటి వ్యక్తుల వద్ద నుండి తీసుకువచ్చి ఇంటి నిర్మాణం చేసుకుని వాటికి మిత్తీలు చెల్లించలేక మనస్థాపంతో నాలుగు రోజుల క్రితం పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కొరకు హైద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి రెండురోజులు వైద్యం చేయించి, అక్కడి నుండి నిమ్స్ ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడని తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఒక కుమార్తె, కుమారుడున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బీదకుంబమైన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


మంత్రి హరీష్‌రావును సన్మానిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

## మంత్రి హరీష్‌రావుకు ఘన సన్మానం

**జహీరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలంతోపాటు నిధులు మంజూరుచేసిన మంత్రి హరీష్‌రావుకు అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆధ్వర్యంలో సంఘం నాయకులు హైదరాబాద్‌లోని మంత్రి నివాసానికి వెళ్లి శాలువా కప్పి పూల బోకేలు అందించి కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు మంత్రి జహీరాబాద్‌కు వస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. భవన నిర్మాణానికి రూ. 90 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే మాణిక్‌రావు సంఘం నాయకులకు అందచేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మొగులయ్య గౌతం, కార్యదర్శి జయరరాజ్,నాయకులు రాంచందర్ భీంవంశీ, నరసయ్య, డి.శ్రీనివాస్, ఇజ్రాయిల్ బాబి, నర్సింలు, లక్ష్మీకాంత్, శివప్ప, కే బిచ్చయ్య, రవికాంత్, మచ్చేందర్, విఠల్, డి కృష్ణ, దామోదర్, వెంకటేశం, కిస్టాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## 'గీతం'లో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

**-ముగింపు ఉత్సవంలో పాల్గొన్న కేయూ డీన్ మల్లారెడ్డి**


కేయూ డీన్ ప్రొఫెసర్ మల్లారెడ్డిని సన్మానిస్తున్న గీతం బాధ్యులు

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** సాంకేతికత పురోగమిస్తున్న తరుణంలో అంతర్ విభాగ పరిశోధనలు, జ్ఞానానికి ప్రాముఖ్యత పెరిగిందని వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం డీన్ ప్రొఫెసర్ మల్లారెడ్డి అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్రాలు, సాంకేతిక పరిజ్ఞానంలో పెరుగుతున్న వినియోగం అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ఆదివారంతో ముగిసాయి. రెండు తెలుగు రాష్ట్రాల గణితశాస్త్ర సంఘం సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం నిర్వహించిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి, గౌరవ అతిథిగా ఏపీటీఎస్ఎంఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్‌న్ కిషన్‌లు పాల్గొని ప్రసంగించారు. అధునాతన పరిశోధనలు, కొత్త విషయాలను తెలుసుకోవడానికి మూడురోజుల సదస్సు తోడ్పడినట్లు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికి ప్రశంసా పత్రాలను అందచేశారు.

## 'ఛలో అసెంబ్లీ' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘంనాయకులు

**జహీరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** 317 జిఒ కారణంగా స్థానికతను కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులు సిఎం కెసిఆర్‌కు వినతి పత్రం అందించేందుకు నిర్వహించనున్న చలో అసెంబ్లి వాల్‌పోస్టర్‌ను ఆదివారం సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులను సంఘం నాయకులు వినతి చేశారు. కార్యక్రమంలో కే విఠల్, సియాసత్ అలీ, బక్కప్రభు, మన్నెల్లి శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెట్టెలు, నోట్‌బుక్స్‌లు, దుప్పట్లు పంపిణీ


విద్యార్థులకు నోట్‌బుక్స్‌లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న భూపాల్‌రెడ్డి

**కంగ్టి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని షెడ్యూల్ కూలాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం, బీసీ వెల్బర్ హాస్టల్ ను వార్డెన్ కోరిక మీద ఆదివారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాస్టన్‌ను సందర్శించి ఆయన చేతులతో విద్యార్థులకు నూతన పెట్టెలు, దుప్పట్లు, నోట్‌బుక్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని లోటును హాస్టల్ వసతిగృహంలో విద్యార్థులకు వార్డెన్‌లు, అక్కడ పనిచేసే సిబ్బంది తీరుస్తున్నారు. అదే విధంగా విద్యార్థులకు విద్య బుద్ధులు నేర్పించి, మంచి క్రమశిక్షణతో ఉన్నత శిఖిరాలను అధిరోహించే స్థాయికి తీసుకురావాలన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు పాఠశాల, వసతి గృహాలేనని, ఎప్పుడు కూడా తోటిమిత్రులతో జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారని ఆయన అన్నారు. వసతి గృహంలో పరిశుభ్రతను పరిక్షించి, హాస్టల్ వార్డెన్‌లు రామప్ప, పండరి లకు అభినందించారు. ఎల్లవేళాలో విద్యార్థుల దగ్గర ఉండి వారికి విద్యతో పాటు మంచినడవడికను నేర్పించాలని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి వసతిగృహాలలో సన్నబియ్యం, కూరగాయలతో మెనునూ పెంచి విద్యార్థులకు పోషక ఆహారాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్‌కె గంగారాం, ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి, జెడ్పిటిసి లలితఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు విశ్వనాథ్, అనిల్, టీఆర్ఎస్ మండల యువ అధ్యక్షులు కాలే రాజు, కృష్ణ ముదిరాజ్, తెరాస కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనిధిలో ఇన్‌హోమ్ కార్యాలయం ప్రారంభం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

వినియోగదారులకు అవసరాలకు అనుగుణంగా అలంకరణ ఉండాలని ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ శ్రీనిధి నెస్ట్‌లో ఆదివారం ఆయన ఇన్‌హోం ఇంటిరియర్స్ నూతన కార్యాల యాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కొండాపూర్‌కు చెందిన ఇంటిరియర్ డిజైనర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఇంటియర్స్ సేవలు ఇక్కడ అందుబాటులోకి రావడంతో ప్రజలు నగరానికి వెళ్లకుండా ఇక్కడ నుంచే వివిధ డిజైన్లలో అందించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొంతం బాల్‌రెడ్డి, చిల్కూరి రామలింగారెడ్డి, ఆర్.వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటేష్, జి.రవి, ఎం.మల్లేశ్, జి.సంజీవరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**కంగ్టి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

కంగ్టి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో అభివృద్ధి పథకాలను స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రజలవద్దకు పాలనను ప్రారంభించారు. మండలలోని ఆయా గ్రామాలలో (నాగూర్ (కె), బీంరా, తుర్కవాడగామ, దెగుల్‌వాడి) గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజలు ఎమ్మెల్యేను ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించారు. అర్హులైన లబ్ధిదారులకు ఆసరాపెన్షన్ ధృవపత్రలను, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని విధులకుండా తిరుగుతూ ఎడతెరిపి కురుస్తున్న వర్షంలో కూడా స్వయంగా ప్రజలకు వద్దకు వెళ్ళి వారికి రావాల్సిన చెక్కులను అందజేయడం జరిగింది. కంగ్టి గ్రామంలో నూతనంగా టీఆర్ఎస్ ప్రభుత్వం 57 ఏండ్లు పైబడిన 103 మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు ధృవ పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి ఇప్పటి వరకు కంగ్టి గ్రామానికి చెందిన సుమారు 150 మంది లబ్ధిదాలకు ఒక కోటి యాభైలక్షాల రూపాయలు ఇచ్చామని, అదే విధంగా పంటల కొనుగోలుపై టీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుటుందని, కంగ్టి మండలానికి సింగూర్ నుండి బసవేశ్వర పథకం ద్వారా 20 వేల ఎకరాలకు నీటిని త్వరలో అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నారాయణఖేడ్ నుండి దెగుల్‌వాడి వరకు డబుల్ రోడ్ లైన్లకు 58 కోట్ల రూపాయలను టీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చుచేసిందని, కంగ్టి నుండి పిట్లం వెళ్లే రోడ్డుకు 18 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేశామని, అదే విధంగా 50 లక్షల రూపాయలతో ఇంటర్ మీడియట్ కాలేజీని ఏర్పాటు చేశామని, టీటీడబ్ల్యూఆర్ఎస్ హాస్టల్ వసతికి 4 కోట్ల 20 లక్షలు ప్రభుత్వం చెల్లించిదని, కంగ్టి మండలంలోని ఆయా గ్రామాలకు ఇంటింటి నీళ్ల (మిషన్ భగీరథ) కు 1 కోటి 50 లక్షల రూపాయలతో త్రాగు నీరు అందిచామని, ఎస్సీ, కురుమ, ముదిరాజ్, లింగాయత్, మైనార్టీ వర్గాలకు కమ్యూనిటీ భవనాలను కట్టించామని సగర్వంగా చెప్పుకోచ్చారు. రైతుబంధు ద్వారా కంగ్టి గ్రామానికి ఒకటవ పంట విడుతగా 1 కోటి 91 లక్షల రైతుబంధు ఇస్తామని, రైతుబీమాకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో రైతుపేరిట 3500 రూపాయల రైతుబీమాను ప్రభుత్వం చెల్లిస్తుందని, ఇప్పటివరకు కంగ్టి గ్రామంలో 70 లక్షల రూపాయలు రైతుబీమా పథకం ద్వారా అందించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్‌కె గంగారాం, ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట లలితఆంజేయులు, వైస్ ఎంపీపీ రేఖ పాటిల్, కంగ్టి సర్పంచ్ నర్సమ్మ, బీరాం సర్పంచ్ బస్వరాజ్, మండల యూత్ అధ్యక్షులు కాళే రాజు, యువ నాయకుడు క్రిష్ణ ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కంగ్టిలో ఆసరా పెన్షన్ కార్డును అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, తదితరులు

## అట్టహాసంగా రాష్ట్ర స్థాయి రోప్‌స్కిప్పింగ్

**-చాంపియన్‌షిప్ విజేతలకు ట్రోఫి అందజేత**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని రోటర్‌డ్యామ్ అంతర్జా తీయ పాఠశాలలో రాష్ట్ర స్థాయి రోప్‌స్కిప్పింగ్ చాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. రోప్‌స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు ఇక్కడ పోటీలు నిర్వహించగా వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం జరిగిన పోటీల ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోప్ స్కిప్పింగ్ అధ్యక్షులు-పీర్జాదీగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. కేంద్రీయ విద్యాలయం-1 (ఉప్పల్), రోటర్‌డ్యామ్ అంతర్జా తీయ పాఠశాల, మెరిడియన్, న్యూడైమన్షన్, దేవేంద్ర విద్యాలయం, కెవి ఖమ్మం తదితర పాఠశాలల నుంచి దాదాపు 160 మంది విద్యార్థిని, విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మేయర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రోప్‌స్కిప్పింగ్ విద్యార్థుల్లో మానసిక, శారీరక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. మొదటి రోప్ స్కిప్పింగ్ చాంపియన్ పోటీలు నిర్వహించిన రోటర్ డ్యామ్ స్కూల్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈపోటీల్లో రోటర్‌డ్యామ్ అంతర్జాతీయ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి చాంపియన్‌షిప్‌ట్రోఫిని మేయర్ వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. మెరిడియన్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో, న్యూడైమన్షన్ స్కూల్, దేవేంద్ర విద్యాలయం విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. ఈసందర్భంగా విచ్చేసిన రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ వారిని సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబ రిచన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.భానుప్రకాష్ నాయర్, రోటర్‌డ్యామ్ స్కూల్ డైరక్టర్ స్వేతారెడ్డి, ప్రిన్సిపాల్ రూపారెడ్డి, ఉపాధ్యాయులు, నిర్వహకులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**శామీర్‌పేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** లక్ష్మాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గంను ఆదివారం సంఘం సభ్యులు సమావేశమై ఎన్నుకున్నారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్‌లో గ్రామ కమిటీ ఎన్నిక సందర్భంగ ముదిరాజ్ సంఘం సభ్యుల సమావేశం జరిగింది. లక్ష్మాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా కటికెల వెంకటస్వామి ముది రాజ్, ఉపాధ్య క్షులు కావలి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగ మంద స్వామి, కోశాధికారిగ కీసరి భాస్కర్, కార్యదర్శిగ కటికెల గోపి, జాయింట్ సెక్రటరీగ కావలి చిన్నబాబు, సలహాదారులుగ ఎనమైన అంజ నేయులు, కావలి శ్రీను, భీమరి మల్లేశ్‌లు ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీ రెండు సంవత్సరాల వరకు పనిచేస్తుందని ప్రధాన కార్యదర్శి మంద స్వామి పేర్కొన్నారు.

## హనుమాన్ గణేశ్ మండపంలో అన్నదానం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో ఆదివారం అన్నదానం చేశారు. హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతిని ప్రతిష్ఠించి గత 12 రోజులుగా నిత్య పూజలు చేస్తున్నారు. గణేశ్ ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపం ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. సిఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసర కాలనీల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాన్ని సీ ్వకరించారు. ఈకార్యక్రమంలో మండల రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్ బండారి అంజనేయులు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు నాగులపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, 4వ వార్డు టిఆర్ఎస్ అధ్యక్షులు మెదబోయిన సంజీవ, నాయకులు కొంతం నర్సింహ్మారెడ్డి, పాల్గొన్నారు.

## నేడు ఘట్‌కేసర్ మండల పరిషత్ సమావేశం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండల పరిషత్ సర ్వసభ్య సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వై.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల సమావేశపు హాలులో ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈసమావేశంలో ఎజెండాలోని అంశాలు, ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుందని ఆమె తెలిపారు. ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

## వర్షాలతో అతలాకుతలం

**శామీర్‌పేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చెరువు,కుంటల్లోకి కొత్త నీరు చేరి జలకళ ఏర్పడింది. రెండు,మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కూడ కురవటం వల్ల శామీర్‌పేట పెద్ద చెరువు మరో సారి నీటితో నిండి అలుగులు పెద్ద ఎత్తున వెళుతూ నీరు పారుతూ పరవళ్ల తొక్కుతున్నాయి. ఈ పెద్ద చెరువుకట్ట వద్ద ఉన్న రాజీవ్‌ర హదారి బ్రిడ్జి కింద నుంచి వాగులోకి వెళుతున్న చెరువు నీరు పొంగిపొర్లుతూ వెళుతూ అందరిని ఆకర్షింపజేస్తున్నాయి.గత నెలలో కురిసిన వర్షాలకు శామీర్‌పేట పెద్ద చెరువు నిండిన సంగతి తెలిసిందే. గత మూడు రోజుల నుంచి కొన్ని సార్లు భారీ వర్షాలు, మరి కొన్ని సార్లు తేలిక పాటి వర్షాలు, రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండ వర్షాలు కురుస్తూ ఉండటంతో చెరువు,కుంటల్లోకి కొత్త నీరు చేరి జలకళ ఏర్పడింది. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోనూ, తూంకుంట మున్సిపాల్టీ ప్రాంతంలోనూ ఉన్న చెరువు కుంటలు చాలా వరకు నిండి కొత్త నీటితో జలకళ ఏర్పడి పరవళ్ల తొక్కుతున్నాయి. ఆయా ప్రాంతాల్లోని గ్రామాల్లో రోడ్లన్ని బురదమయంగా మారాయి. రోడ్లకు, రోడ్ల పక్కన నీటి నిల్వలు ఏర్పడి ప్రజలకు ఇబ్బందకరంగా మారాయి. ఈ సారి వర్షాకాలం గతంలో ఎన్నడు లేని విధంగ ముందుగానే వర్షాలు కురిసి చెరువు, కుంటల్లోకి నీరు చేరటంతో రైతాంగంలోనూ సంతోషం ఏర్పడింది. ఏ గ్రామాన్ని సందర్శించినా చెరువు,కుంటలు అన్ని కూడ నీటితో కళకళలాడుతున్నాయి. శామీర్‌పేట పెద్ద చెరువు వాగు కొత్త నీటితో పారుతూ పలు చోట్ల కూడ ఆనకట్టలు, మత్తడిలు నిండి పరవళ్ల తొక్కుతున్నాయి. గత నెలలో సుమారు 25రోజుల పాటు కురిసిన వర్షాలతో చాలా వరకు చెరువు,కుంటల్లోకి నీరు రావటం, కొన్ని నిండటం కూడ జరిగింది. ఇటీవల మూడు,నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో చాలా వరకు చెరువు,కుంటలు నిండిపోవటం, మరి కొన్ని నిండటానికి చేరువలో ఉండటం జరిగింది. కొన్ని గ్రామా ల్లో ప్రజల రాకపోకలకు కూడ ఇబ్బందికరంగ మారాయి. తూంకుం ట వైపున నుంచి శామీర్‌పేట బూర్గు చెరువుకు వెళ్లే నీరు వాగుపారు తూ నిండుతూ రోడ్లపైకి నీరు రావటంతో అంత జలమయంగ మారాయి. కొన్ని చోట్ల రాకపోకలకు కూడ ఇబ్బందికరంగ మారింది. వాతావరణం పూర్తిగ కొన్ని సార్లు అధిక వర్షం, మరి కొన్ని సార్లు ముసుర్లుతో వర్షం కురుస్తూ ఎడతెరిపి లేకుండ పడుతూ చల్లటి వాతావరణం ఏర్పడి ప్రజలు కూడ ఇబ్బందులు పడుతూ ఇళ్లకు పరిమితం అయ్యే పరిస్థితితులు ఏర్పడుతున్నాయి.

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పవచ్చు. ఈ వాతావరణంలో సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు, జ్వరం, సర్ది, దగ్గు,మలేరియా, డెంగ్యూ వంటివి వచ్చే అవకాశాలు ఉన్నందున ఏ మాత్రం నిర్లక్ష్యం చేయ కుండ ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంకు వెళ్లి పరీక్షలు,చికిత్సలు చేయిం చుకుంటే బాగుంటుందని వైద్యులు సూచిస్తున్నారు. నీటిని కూడ గోరువెచ్చగా వెడిచేసుకుని త్రాగితే బాగుంటుందని, ఆహారం కూడ ఎప్పటికపుడు వంట చేసుకున్న వాటిని భుజిస్తే బాగుంటుందని సూ చిస్తున్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం చేయకుండా వైద్యులచే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. శామీర్‌పేట ఆరోగ్యకేంద్రంలో అన్ని రకాల పరీక్షలు చేస్తున్నందున రోగులు ముందు జాగ్రత్తగా అనారోగ్యంకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు పేర్కొంటున్నారు.

అయితే మండలాల గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో బురదనీరు నిల్వలు ఉండకుండా చూడాలని, పరిశుభ్రతకు పారి శుద్ధ్యం అమలుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పవ చ్చు. అయితే గ్రామాల్లో దోమల నివారణకు గ్రామపంచాయతీల వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వెంటనే గ్రామాల్లో, మున్సిపాల్టీలలోనూ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,సిబ్బంది అప్రమత్తంగ ఉండి ప్రజలు ఇబ్బందులు పడకుండ ముందస్తుగా దోమల నివారణకు, పారిశుద్ధ్యం అమలుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి చొరవ తీసుకోవాలని పలువురు కోరు తున్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండ ముందుస్తుగానే అధికా రులు, ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యం చేస్తూనే అప్రమత్తం చేయటానికి సమస్యలు పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

# స్వచ్ఛ గురుకులను నిరంతరాయంగా కొనసాగించాలి



స్వచ్ఛ గురుకుల ముగింపు కార్యక్రమంలో నృత్యం చేస్తున్న విద్యార్థినీ, చిత్రంలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ తదితరులు

**సంగారెడ్డి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

ఆదివారం మునిపల్లి మండలంలోని బుధేరా సమీపంలోని ప్రభుత్వ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛగురుకుల ముంగింపు కార్యక్రమనం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ బొల్ల మాధవి ఆహ్వానం మేరకు స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో గత వారం రోజులుగా జరుగుతున్న స్వచ్ఛ గురుకుల కార్యక్రమంలో భాగంగా కళాశాలలో పరిసరాలను, గదులను వాషింగ్ పరిసరాలను శుభ్రం చేసినట్లు, ఏప్పటికి ఇలాగే ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించాలని కళాశాల ప్రిన్సిపల్ మాధవికి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ తాను కూడా గురుకులంలోనే చదువును అభ్యసించానని, పేదవారికి ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పిజి గురుకులాలను ప్రారంభించిందని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో అధిక ఫీజులు వెచ్చించి చదివే ఉన్నత చదువులను కూడా ప్రభుత్వం గురుకులాలలో ఉచితంగా అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే అన్నారు.

కళాశాలలో భోజనం ఎలా ఉందని సభాముకంగా విద్యార్థినీలను అడిగారు. వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో రమేష్ చంద్రకులకర్ణి, ఎంఈఓ దశరథ్, తెరాస రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మండల కార్యదర్శి శశి కుమార్, సీనియర్ నాయకులు బాబుపటేల్, చంద్రన్న, అల్లం నవాజ్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ విజయ్‌కుమార్, కుతుబుద్దీన్, మండల రైతుబంధు అధ్యక్షులు పరశురాం గౌడ్, ఎంపీటీసీ శివకుమార్, నాయకులు నాగేష్, వెంకటేష్‌గౌడ్, మైనార్టీ అధ్యక్షులు చీలపల్లి మౌలానా, నాయకులు రోరెమియా, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

సంగారెడ్డి పట్టణంలో గణేష్‌నిమజ్జనోత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. నిమజ్జనోత్సవానికి సంగారెడ్డి పట్టణం సమీపంలోని మహబూబ్‌సాగర్ కట్టపై సంబంధింత అధికారులు ఏర్పాటు చేశారు. క్రేన్‌లతో పాటు విద్యుత్ అలంకరణాలను చేశారు. సాయంత్రం ప్రారంభమైన గణేష్ నిమజ్జన ర్యాలీలు, అర్ధరాత్రి వరకు కొనసాగాయి. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. భాజా భజంత్రీలతో, వినాయకులను ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. సాయంత్రం నుంచి ప్రారంభమైన ఉత్సవాల నిమజ్జన ఊరేగింపు కోలాహలంగా సాగింది. భక్తుల ఆటల పాటలతో కొనసాగిన ఊరేగింపు నిమజ్జనం వరకు సాగింది. నిమజ్జనోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో పండుగవాతావరణం కనిపించింది.

### అల్లాదుర్గంలో....

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడిని ఆదివారం ఉదయం అల్లాదుర్గం పెద్దపటేల్ చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేశారు. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వినాయకుడిని 11 రోజుల పాటు భక్తులచే పూజలు అందుకున్నారు. శనివారం సాయంత్రం ఈ వినాయకుడిని నిమజ్జనానికి తీసుకొని ట్రాక్టర్‌లో పెద్దపటేల్ చెరువు వద్దకు శోభాయాత్రగా తీసుకెళ్లారు. శోభాయాత్రకు తీసుకెళ్తు అల్లాదుర్గం పట్టణంలోని ప్రముఖ విధులగుండా తీసుకెళ్తు యువకులు ఆట పాటాలతో జై వినాయక... జై జై వినాయక అంటూ నమస్మరనాలతో జేజేలు పలుకుతూ ఈ శోభయాత్ర కొనసాగింది. వినాయకుడిని చూడానికి స్థానిక ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ వినాయకుడినిక అల్లాదుర్గం శివారులోని పెద్దపటేల్ చెరువులో ఆదివారం ఉదయం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## న్యాయం జరిగేవరకు పోరాడతాం

**షాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** తమకు న్యాయం జరిగే వరకు భూపోరాటం ఆపమని చంద న్‌వెళ్లి భూనిర్వాసితులు తెలిపారు. గత 43రోజులుగా తమకు న్యాయం చేయాలని రిలే నిరహార దీక్ష చేపట్టిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై భూనిర్వాసితులు ఆదివారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... న్యాయపరంగా తమకు రావాల్సిన భూపరిహారం తమకు అందేవరకు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తునే ఉంటామన్నారు. అక్రమార్కులు తమ పరిహారాన్ని తిని, జల్సాలు చేస్తుంటే తాము ఉపవాసాలతో నిరహా రదీక్షను చేస్తున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకున్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈకార్యక్రమంలో రైతులు అనంతం, శోభ, అంతయ్య, బాలయ్య, భాగ్యమ్మ, అంజయ్య, దయాకర్, జంగయ్య, నర్సింలు, యూసుఫ్ తది తరులు ఉన్నారు.

## స్వచ్ఛ గురుకుల కార్యక్రమాల నిర్వహణ

**కొడంగల్,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త :** తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల మరియు బాలుర కళాశాల కొడంగల్ నందు సెప్టెంబర్ 11వ తేది వరకు స్వచ్ఛ గురుకుల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 2వ రోజున శ్రీమతి ఉషారాణి వైస్‌చైర్మన్ మున్సిపాలిటి కొడంగల్,3వ రోజున ఏరియా హాస్పిటల్ కొడంగల్,గిరిజన గురుకుల కార్యాలయాల సంయుక్త కార్యదర్శి శ్రీమతి విజ యలక్ష్మి,ఉపకార్యదర్శి బాలరాజు,వికారాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటజీ,6వ రోజు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చేసిన కార్యక్రమాన్ని పరిశీలించి అభినందించారు.స్వచ్ఛ గురుకుల కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ భవిష్యత్తులో ఇదే తరహా కార్యక్రమాలను నిర్వహిస్తూ,పాఠశాలను స్వచ్ఛ గురుకులంగా అభివృద్ధి చేసుకోవాల్సిందిగా కోరూతూ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు,కార్టూన్లు ఇతర అంశాలను చూసి వారిని అభినందించారు. చివరిరోజు ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు సుమారు 60 మంది మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పాఠశాల, కళాశాల ప్రధానచార్యులు శ్రీ.బలరాం తెలియజేశారు.విద్యార్థులకు వివిధ పోటీలలో బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి**

**మేడ్చల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధి కిష్టాపూర్‌లో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో స్వచ్ఛ గురుకుల్ ముగింపు కార్య క్రమాన్ని ఆదివారం నిర్వయించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముగింపు ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపిపి మాట్లాడుతూ ఆరోగ్య జీవనం కోసం శుభ్రత అవసరమని, విద్యార్థులు చదువుకునే పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంటే చదువుపై శ్రద్ధ కనబర్చే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పిన చదువుకుని విద్యార్థులు చదవులో రాణిం చాలని సూచించారు. కష్టపడి చదువుకున్న వారే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని అన్నారు. కార్యక్రమ అనంతరం వివిద పోటీల్లో గెలుపొందిన విజేత విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అవధానం శైలజ, ఉపాధ్యాయులు, సిబ్బందిపాల్గొన్నారు.

## రాజ్యాంగంతోనే సామాజిక న్యాయం,పదవులు

**ఘట్‌కేసర్, సెపె ్టంబర్ 11, ప్రభాతవార్త:** అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అన్ని వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా పదవులు సిద్ధించాయని ఎదులాబాద్ మాజీ సర్పంచ్ బట్టె శంకర్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటరే ్నషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్ల ్డానికి 74వ వారం నిత్యపూలమాల కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ శంకర్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ అందించిన సేవలను శంకర్ కొనియాడుతూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చేందుకు ఆయన చూపిన భాటలో పదవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, మాజీ వార్డుసభ్యులు బింగి యుగంధర్‌గౌడ్, రజక సంఘం నాయకులు ఎర్రోళ్ల మురళీ, ఎదులాబాద్ టిఆర్ఎస్ అధ్యక్షులు అల్లం శంకర్, ప్రధాన కార్యదర్శి కె.చిరంజీవి, నాయకులు నర్సింహ్మా, బాలయ్య, చందు, అనిల్‌కు మార్, అంజయ్య, గణేశ్, మహేశ్, పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపికపై చర్చలు

**-ముత్యాలుయాదవ్‌కే అవకాశం..?**

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుని ఎంపికపై ఆదివారం సమావేశం నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని మండల పరిషత్ దుకాణ సముదాయంలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరైన నాయకుల్లో ఆసక్తి కల్గిన నేతకు మున్సిపల్ అధ్యక్ష పదవి అప్పగించాలని నిర్ణయించారు. అధ్యక్ష పదవి రేసులో రేసులో ఉన్న మాజీవార్డు సభ్యులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌ను నియమించాలని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. అధ్యక్షుని ఎంపికలో డిసిసి జాప్యం చేస్తుండటంతో కొందరు కాంగ్రెస్‌పార్టీకి గుడ్‌బై చెప్పి అధికారం టిఆర్ఎస్‌లో చేరుతుండటంతో అప్రమత్తమైన పట్టణ నాయకులు ఎట్టకేలకు అధ్యక్ష ఎంపికపై అత్యవసరంగా చర్చించారు. అందరి అందుబాటులో ఉండి పార్టీ బాధ్యతలు నిర్వహించేందుకు ముత్యాలుయాదవ్ ముందుకు రావడంతో ఆయనకే మున్సిపల్ బాధ్యతలు అప్పగించాలని అధిష్టానంకు ప్రతిపాదించాలని తీర్మాణించినట్లు సమాచారం. సమావేశానికి హాజరు కాని నాయకులకు పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వకూడదని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈసమావేశంలో మైసమ్మగుట్ట ఆలయ చైర్మన్ మామిండ్ల చిత్తారియాదవ్, పట్టణ అధ్యక్షులు వుల్లి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, అబ్రహంరాజు, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ బొక్క సంజీవరెడ్డి, నాయకులు జెల్ల నాగేశ్, బొక్క సత్తిరెడ్డి, ఎం.ఎ.రహమాన్, ఫారూఖ్, జియపల్లి బద్రి, సురేశ్‌గౌడ్, ఎం.కార్తీక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.